# జ్ఞాపకాలు

ఇంద్రాణీ జగ్జీవన్‌రామ్

ఆంగ్లానువాదం

**తారా జోషీ**

తెలుగు అనువాదం

**డి.చంద్రశేఖర రెడ్డి**

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | చిన్ననాటి రోజులు | 13 |
| 2. | అంటరానితనంతో ముఖాముఖీ | 20 |
| 3. | వివాహం – ఒక భోజ్‌పురి గ్రామంలో జీవితం | 30 |
| 4. | బాబు జగ్జీవన్ రామ్ | 40 |
| 5. | విద్యాభ్యాసం, అస్పృశ్యతపై పోరాటం | 51 |
| 6. | రాజకీయ జీవనప్రారంభం | 55 |
| 7. | కమ్యూనల్ అవార్డు | 60 |
| 8. | రాష్ట్ర, దేశ రాజకీయాల్లో గాఢమగ్నత | 66 |
| 9. | బీహారు మంత్రి వర్గం, 1937 | 81 |
| 10. | గాంధీ సుభాస్‌ల మధ్య విభేదాలు | 95 |
| 11. | జైలు నుండి ఉత్తరాలు | 101 |
| 12. | స్వాతంత్ర్యం దిశగా | 116 |
| 13. | మళ్లీ కారాగారంలో | 124 |
| 14. | దళితుల ప్రయోజనాల రక్షణలో | 130 |
| 15. | కేంద్ర మంత్రి వర్గంలో | 137 |
| 16. | మధ్యంతర ప్రభుత్వంలో కార్మికమంత్రి | 141 |
| 17. | స్వాతంత్ర్యం – దేశవిభజన వ్యథ | 155 |
| 18. | గాంధీజీ హత్య | 168 |
| 19. | కార్మిక శాఖామంత్రిగా జగ్జీవన్ రామ్ | 172 |
| 20. | తొలి రిపబ్లిక్ డే – రాష్ట్రపతి ఎన్నిక | 178 |
| 21. | రవాణా కమ్యూనికేషన్ల శాఖామంత్రిగా | 189 |
| 22. | కేంద్ర రైల్వే శాఖామంత్రిగా రెండవ సాధారణ ఎన్నికల్లో ఏకగ్రీవ ఎన్నిక | 196 |
| 23. | కుటుంబ వ్యవహారాలు | 202 |
| 24. | మా కాశ్మీరు యాత్ర | 212 |

| | | |
|---|---|---|
| 25. | మూడవ సాధారణ ఎన్నికలు | 219 |
| 26. | చైనా వంచన | 225 |
| 27. | గుజరాత్‌లో పుణ్యస్థలాల దర్శనం | 229 |
| 28. | జగ్జీవన్ విద్యాభవన్ | 233 |
| 29. | కామరాజ్ పథకం – రాజీనామా | 236 |
| 30. | పండిట్ జవహర్లాల్ నెహ్రూ మృతి | 244 |
| 31. | కన్యాకుమారిలో కొత్తసంవత్సరం | 249 |
| 32. | పాకిస్తాను దాడి | 252 |
| 33. | కొత్త ప్రధానమంత్రి ఎన్నిక | 257 |
| 34. | కార్మిక ఉపాధి పునరావాస మంత్రిత్వశాఖ | 261 |
| 35. | జగ్జీవన్ రామ్ ఘనవిజయం | 264 |
| 36. | హరిత విప్లవం | 266 |
| 37. | రాష్ట్రపతి ఎన్నికలో సంఘర్షణ | 279 |
| 38. | కాంగ్రేసు పార్టీలో చీలిక | 287 |
| 39. | కొత్తకాంగ్రేసు అధ్యక్షుడు జగ్జీవన్ రామ్ | 290 |
| 40. | భారత రక్షణమంత్రి | 296 |
| 41. | పాట్నా సమావేశం | 298 |
| 42. | కాంగ్రేసు అఖండవిజయం | 301 |
| 43. | మళ్లీ రక్షణమంత్రి | 307 |
| 44. | భారత – యుఎస్ఎస్ఆర్ సంధి | 310 |
| 45. | శరణార్థుల సమస్య | 312 |
| 46. | కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు | 314 |
| 47. | తూర్పు కమాండ్ సందర్శన | 328 |
| 48. | పాకిస్తాన్ యుద్ధం | 332 |
| 49. | విజయోత్సవాలు | 340 |
| 50. | యుద్ధవీరులకు సన్మానం | 349 |
| 51. | ఘాజీ | 353 |
| 52. | తూర్పు సరిహద్దు | 355 |

# చిన్ననాటి రోజులు

## కుటుంబనేపథ్యం

చర్మకారుల్లో ఒక ఉపకులం ధుసియాలు. బీహారు పశ్చిమజిల్లాలు, ఉత్తర ప్రదేశ్ తూర్పు జిల్లాల్లో ధుసియాలు ఎక్కువగా ఉంటారు. జీవనోపాధి నన్వేషిస్తూ వాళ్లు దేశమంతా వ్యాపించారు. పశ్చిమాన పెషావరు నుండి తూర్పున థాయ్‌లాండ్ దాకా విదేశాల్లో కూడా వ్యాపించారు. బ్రిటిషు వాళ్లకు కాంట్రాక్టు కూలీలుగా ఆఫ్రికాకు కూడా వలస వెళ్లారు. వాళ్లు ఎక్కడికి వెళ్లినా ఆహారం, భాష, ఆచారాల విషయంలో తమ ప్రత్యేకతను కాపాడుకున్నారు. తోలు పరిశ్రమలోనే కాక వాళ్లు వ్యవసాయంలో కూడా పనిచేశారు. కుల వివక్షాపూరితమైన హిందూ సమాజం కష్టపడి పనిచేసే ఈ జనాన్ని అస్పృశ్యులని పేరుపెట్టి దూరంగా ఉంచింది. అణచివేతకు, నిర్లక్ష్యానికి, దౌర్జన్యానికి గురైన ఈ కులానికి అభివృద్ధి ద్వారాలన్నీ మూసుకుపోయాయి. మా పూర్వికులు ఈ ధుసియా అనే ఉపకులానికి చెందినవాళ్లు.

మా తాత అలహాబాదులోని ముఠ్ఠీగంజ్ ప్రాంతంలో నివసించేవాడు. ఆయన చాలా పేదవాడు. మానాన్న బీర్బల్ దాస్ 1852 లో జన్మించాడు. పిల్లలమంతా ఆయన్ని బాబా అని పిలిచేవాళ్లం. తనకు చదువుకోవాలన్న అభిలాష ఉండేదనీ కాని కుటుంబ పరిస్థితులు అనుకూలించలేదనీ బాబా చెప్పేవాడు. దగ్గరిలోని పాఠశాల వెలుపల నిలబడి బడికి వెళుతున్న పిల్లలవైపు ఆశగా చూస్తున్న ఆయన్ని ఉపాధ్యాయుడు చూశాడట. ఆయన బాబాను పిలిచి బడి ఫీజుకట్టి పుస్తకాలు కొనుక్కుంటే చాలుననీ తక్కిన సహాయమంతా చేస్తాననీ చెప్పాడు. నాన్న ఒక దర్జీ వద్ద సహాయకుడిగా చేరి చేత్తో టోపీలు కుట్టడం నేర్చుకున్నాడు. అప్పటికి కుట్టుమిషన్లు వాడడం లేదు. బడి ఫీజుకు, పుస్తకాలకు అవసరమైన డబ్బు నాన్న ఆదాచేశాడు. ఉపాధ్యాయుడు చాలా తోడ్పడ్డాడు.

ఆ రోజుల్లో బ్రిటిషుసైన్యం స్థానిక వైద్యుల్ని నియమించుకునేది. తెలివైన భారతీయ విద్యార్థులు ఎనిమిదో తరగతి పాసయిన తర్వాత వైద్య విద్య నభ్యసించవచ్చు.